గ్రూప్-2 పరీక్షలను విజయవంతం చేయాలి

కలెక్టర్ టీఎస్ దివాకర

ములుగురూరల్, డిసెంబర్ 12 : ఈ నెల 15, 16 తేదీల్లో ములుగు జిల్లాలో జరిగే గ్రూప్-2 పరీక్షలను విజయవంతం చేయాలని కలెక్టర్ టీఎస్ దివాకర అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో టీజీపీఎస్సీ గ్రూప్-2 పరీక్షల నిర్వహణపై రీజినల్ కోఆర్డినేటర్స్, పోలీస్ నోడల్ ఆఫీసర్స్, చీఫ్ సూపరింటెండెంట్స్, డీవో, ఫ్లయింగ్ స్క్వాడ్, జాయింట్ రూట్ ఆఫీసర్‌తో నిర్వహించిన ట్రైనింగ్ కమ్ కోఆర్డినేషన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. పరీక్ష కేంద్రాల వద్ద 144సెక్షన్ అమలు చేయాలని ఆదేశించారు. జిల్లాలో తొమ్మిది పరీక్ష కేంద్రాల్లో 2195 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. సమావేశంలో అదనపు ఎస్పీ సదానందం, ఆర్‌సీ మల్లేశం, ఏఆర్‌సీ బాలయ్య, చీఫ్ సూపరింటెండెంట్, డిపార్ట్‌మెంటల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్స్ పాల్గొన్నారు.

బొడ్రాయికి మాజీ ఎమ్మెల్యే గండ్ర పూజలు

పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే గండ్ర

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 12 : మంజూరునగర్ వేంకటేశ్వర స్వామిని గురువారం మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భూపాలపల్లి మండలం చికెన్‌పల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజలందరికీ మహాలక్ష్మి, శ్రీలక్ష్మి, బొడ్రాయి దేవతల కృప ఉండాలని కోరుకున్నారు. రాంపూర్ గ్రామానికి 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న చికెన్‌పల్లిని రానున్న రోజుల్లో ఏ అవకాశం వచ్చినా గ్రామ పంచాయతీగా చేస్తానని హామీ ఇచ్చారు. బొడ్రాయి ప్రతిష్ఠాపనకు రూ.20 వేల విరాళం అందించారు. అలాగే బొడ్రా యి ప్రతిష్టకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు హాజరై పూజలు చేశారు. బీఆర్ఎస్ భూపాలపల్లి పట్టణ, మండ ల నాయకులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీ నేతలతో సమావేశం

చర్చిస్తున్న మహదేవపూర్ ఎంపీడీవో వెంకటేశ్వర్లు

మహదేవపూర్/ గణపురం/ఏటూరునాగారం/మంగపేట, డిసెంబర్ 12 : గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా రూపొందించిన డ్రాఫ్ట్ ముసాయిదా పోలింగ్ కేంద్రాలపై గురువారం అధికారులు వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. మహదేవపూర్, గణపురంలో ఎంపీడీవోలు వెంకటేశ్వర్లు, భాస్కర్, ఏటూరునాగారంలో జిల్లా సివిల్ సప్లై అధికారి రాంపతి, ఎంపీవో కుమార్, మంగపేటలో సూపరింటెండెంట్ ఆలేటి సుదర్శన్, ఎంపీడీవో భద్రు పాల్గొని అభ్యంతరాలు, సవరణలపై చర్చించారు. పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలు, సవరణలు ఉంటే ఈ నెల 13న లిఖితపూర్వకంగా అందజేయాలని వారికి సూచించారు. వేర్వేరుగా జరిగిన సమావేశాల్లో కాంగ్రెస్, బీజేపీ మహదేవపూర్ మండల అధ్యక్షులు ఎండీ అక్బర్ ఖాన్, ఆకుల శ్రీధర్, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు ఎండీ అలీంఖాన్, గణపురం సొసైటీ చైర్మన్ కన్నెబోయిన కుమార్‌యాదవ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మోతె కర్ణాకర్‌రెడ్డి, సొసైటీ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ, నాయకులు దూడపాక దుర్గయ్య, మామిండ్ల మల్లికార్జున్ గౌడ్, ఏటూరునాగారంలో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ నాయకులు చిటమట రఘు, దేవేందర్, మల్లారెడ్డి, ఖాజాపాషా, చంద్రబాబు, రామకృష్ణ, గౌస్, కిశోర్, రంజిత్, విష్ణు, రాజశేఖర్ పాల్గొన్నారు.

కేటీకే 8 ఇంక్లైన్‌లో భద్రతా పక్షోత్సవాలు

గణపురం, డిసెంబర్ 12 : మండలంలోని బస్వరాజుపల్లిలోని కేటీకే 8 ఇంక్లైన్‌లో 55వ వార్షిక భద్రతా పక్షోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని జనరల్ మేనేజర్ (పర్యావరణం) సైదులు, జనరల్ మేనేజర్ (భూపాలపల్లి) ఏ రాజేశ్వర్‌రెడ్డి సమక్షంలో కమిటీ సభ్యులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఉద్యోగులు భద్రతా నియమాలను అనుసరించడంలో నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. కమిటీ సభ్యులు వివిధ భద్రతా ప్రాంతాలను సందర్శించి చెక్ లిస్ట్ ప్రకారం తనిఖీలు నిర్వహించారు. ట్రేడ్ టెస్ట్‌లో ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు బహుమతులు అందజేశారు.

ద్వారకపేటలో అగ్ని ప్రమాదం

ధాన్యం, మిర్చితోట దగ్ధం

టేకుమట్ల, డిసెంబర్ 12 : మండలంలోని ద్వారకపేటలో ప్రమాదవశాత్తు జరిగిన అగ్నిప్రమాదంలో వరి ధాన్యం, మిర్చి తోట కాలిపోయింది. బాధిత రైతుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన మండల జనార్దన్‌రెడ్డికి చెందిన 11 ఎకరాల భూమిని శిరంశెట్టి రాములు, రేణుకుంట్ల సమ్మయ్య, ఎండీ రఫీక్ పాషా కౌలుకు తీసుకుని వరి, మిర్చి, పత్తి పంటలు వేశారు. వీరి భూమి పక్కనే ఉన్న పింగిళి రాజిరెడ్డి తన పొలంలోని కొయ్యలకు గురువారం నిప్పుపెట్టాడు. మంటలు పక్కనే ఉన్న కౌలు రైతుల వరి కొయ్యల అంటుకుని, వరి కుప్పలు, పరదాలు, మిర్చి తోటకు, బావి నుంచి వేసిన పైపు, వైరు బండిల్స్‌కు అంటుకున్నాయి. మంటల వేగంగా వ్యాప్తి చెందడంతో ఆర్పడం తనవల్ల కాకపోవడంతో వెంటనే రాజిరెడ్డి ఊళ్లోకి వెళ్లి కౌలు రైతులతో పాటు, గ్రామస్తులకు తెలుపడంతో వారు అక్కడికి వచ్చి మంటలు ఆర్పివేశారు. ప్రమాదంతో ముగ్గురు కౌలు రైతులకు రూ.1.50 లక్షల నష్టం వాటిల్లినట్లు బాధితులు తెలిపారు.

పండుగ వాతావరణంలో డైట్ కార్యక్రమం నిర్వహించాలి

- కలెక్టర్లు టీఎస్ దివాకర, రాహుల్‌శర్మ
- అధికారులతో సమావేశం

మాట్లాడుతున్న కలెక్టర్ దివాకర

ములుగురూరల్/భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 12 : ఈ నెల 14వ తేదీ నుంచి అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్, కేజీబీవీ పాఠశాలల్లో నూతన డైట్ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని ములుగు, భూపాపల్లి కలెక్టర్లు టీఎస్ దివాకర, రాహుల్ శర్మ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశం మందిరంలో వివిధ శాఖల అధికారులుతో వారు సమావేశం నిర్వహించి మాట్లాడారు. ములుగు జిల్లాలోని 84, భూపాలపల్లిలో 61 వసతి గృహాల్లో నూతన డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రిన్సిపాల్స్, పిల్లల తల్లిదండ్రులు, ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని అన్నారు. తల్లులకు పిల్లల ఆహార అలవాట్లపై అవగాహన కల్పించడం, పౌష్టికాహారంపై శ్రద్ధ పెంచడం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. మెనూ ఏమిస్తున్నారో తల్లిదండ్రులకు తెలియాలని, ఇందుకు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. వంటశాలలు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, మండల ప్రత్యేక అధికారులు కార్యక్రమ ప్రత్యేక అధికారులుగా వ్యవహరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జిల్లా, జోనల్, మండల స్థాయి అధికారులు పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, సంబంధితశాఖ అధికారులు, భూపాలపల్లి అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డీఈవో రాజేందర్, ఎస్సీ, బీసీ, ఎస్టీ సంక్షేమ అధికారులు సునీత, శైలజ, చిన్నయ్య, ప్రత్యేక అధికారులు, వసతి గృహాలు, రెసిడెన్షియల్, కేజీబీవీ, ప్రత్యేక పాఠశాలల ప్రత్యేక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పేరుకుపోయిన శిస్తు బకాయిలు

ఏటూరునాగారం, డిసెంబర్ 12 : ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీకి వివిధ ప్రభుత్వ కార్యాలయాల నుంచి శిస్తు రూపంలో రావాల్సిన బకాయిలు పేరుకుపోతున్నాయి. 2023-24 సంవత్సరానికిగాను ప్రభుత్వ కార్యాలయాల నుంచి సుమారు రూ.16లక్షలకు పైగా రావాల్సి ఉన్నట్లు తెలుస్తున్నది. మండల పరిషత్ కార్యాలయం నుంచి రూ. 5.58లక్షలు, అటవీశాఖ నుంచి రూ. లక్ష, పోలీస్‌స్టేషన్ నుంచి రూ.2.50లక్షలు, ఆర్‌అండ్‌బీశాఖ కార్యాలయం నుంచి రూ. 42వేలు, గిరిజన గురుకుల పాఠశాల నివాస క్వార్టర్ల నుంచి రూ.7.35లక్షలు, సబ్‌ట్రెజరీ కార్యాలయం ద్వారా రూ.58వేలు, పంచాయతీ రాజ్ డీఈఈ కార్యాలయం నుంచి రూ.32వేలు, టీఎస్‌ఎన్‌పీడీసీఎల్ సబ్‌స్టేషన్ నుంచి రూ.62వేల వరకు బకాయి రావాల్సి ఉంది. బకాయి చెల్లించాలని నోటీసులు జారీచేశామని పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

ప్లాంటేషన్‌ను పరిశీలించిన డీఎఫ్‌వో

కాటారం, డిసెంబర్ 12 : మండలంలోని కొత్తపల్లి సెక్షన్ పరిధి మేడిపల్లి సమీపంలోని ఆడవుల్లో ప్లాంటేషన్లు, చెక్ డ్యామ్‌లను భూపాలపల్లి డీఎఫ్‌వో నవీన్‌రెడ్డి గురువారం పరిశీలించారు. క్యాలెండర్ ఆపరేషన్లను విజయవంతంగా పూర్తి చేయాలని సిబ్బందిని ఆదేశించారు. ప్లాంటేషన్లలో మొక్కలు ఎదిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా ప్లాంటేషన్లకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. కార్యక్రమంలో భూపాలపల్లి ఎఫ్‌ఆర్వో నరేశ్, ఎఫ్‌ఎస్‌వో సంతోష్, ఎఫ్‌బీవో భాస్కర్ పాల్గొన్నారు.

ఐదు పంచాయతీల్లో సర్వేకు బ్రేక్

ఏటూరునాగారం, డిసెంబర్ 12 : మండలంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం నిర్వహిస్తున్న సర్వే కొన్ని గ్రామాల్లో యాప్ ఆఫ్‌లైన్ అంటూ రావడంతో సర్వే కోసం వెళ్లిన పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది వెనుదిరిగి వస్తున్నారు. మండలంలో 12గ్రా మ పంచాయతీలు ఉండగా ఏటూరునాగారం, కొండాయి, అల్లంవారిఘనపూర్, చెల్పాక, షాపల్లి గ్రామాల్లో యాప్‌లు పని చేయడం లేదు. దీంతో మూడు రోజులుగా కొనసాగుతున్న సర్వేకు ఈ గ్రామాల్లో బ్రేకు పడింది. ఏటూరునాగారం పంచాయతీ పరిధిలో నాలుగు వేలకు పైగా ఇండ్లు సర్వేచేయాల్సి ఉంది. ప్రస్తుతం సర్వే చేసేందుకు అధికారులు ప్రయత్నం చేయగా యాప్ ఆఫ్‌లైన్‌లో ఉన్నట్లు చూపిస్తున్నది. దీంతో సర్వే సిబ్బంది వెనుతిరిగి వచ్చినట్లు ఎంపీడీవో రాజ్యలక్ష్మి తెలిపారు.

ఆది ముక్తీశ్వర ఆలయంలో ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ

కాళేశ్వరం, డిసెంబర్ 12 : కాళేశ్వరంలోని ఆది ముక్తీశ్వరస్వామి ఆలయంలో ధ్వజస్తంభ పునఃప్రతిష్ఠ వేడుక వైభవంగా జరిగింది. మహదేవ వేద పాఠశాల ప్రధాన అధ్యాపకులు దుద్దిళ్ల మనోహరశర్మ అవధాని ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఉదయం 8:26 గంటలకు ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వహణ అధికారి మారుతి, సూపరింటెండెంట్ బుర్రి శ్రీనివాస్, గ్రామస్తులు పాల్గొన్నారు.

డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు ప్రారంభం

మహదేవపూర్, డిసెంబర్ 12 : మండలకేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం డిగ్రీ తృతీయ, ద్వితీయ సంవత్సర సెమిస్టర్ పరీక్షలు ప్రారంభమయ్యాయి. తృతీయ సంవత్సరం విద్యార్థులకు మ్యాథ్స్, ఎకనామిక్స్, వాటర్ రీసోర్స్ మేనేజ్‌మెంట్, బిజినెస్ ఎకనామిక్స్, తెలంగాణ ఎకానమి సబ్జెక్టులు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్ సబ్జెక్ట్ పరీక్షలు నిర్వహించారు. 195 మంది విద్యార్థులకు 186 మంది హాజరైనట్లు ప్రిన్సిపాల్ జన్ను విజయ్‌కుమార్ తెలిపారు.

రాష్ట్ర స్థాయికి ఆర్‌ఎంసీ విద్యార్థిని ప్రదర్శన

మంగపేట, డిసెంబర్ 12 : జాకారంలో సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్‌ఫెయిర్‌లో మండలంలోని కమలాపురం ఆర్‌ఎంసీ పాఠశాల విద్యార్థిని శ్రీనయన ప్రదర్శించిన 'స్మార్ట్ ప్లాట్ ఫాం టు ప్రివెంట్ ఆక్సిడెంట్ ఎట్ రైల్వే స్టేషన్స్' అనే ప్రాజెక్టు ఉత్తమ ప్రదర్శనగా గుర్తింపు పొంది రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. నిర్వాహకుల నుంచి శ్రీనయనతో పాటు, గైడ్ టీచర్ దామోదర్ ప్రశంసా పత్రాలతో పాటు జ్ఞాపికలు అందుకున్నారు. ప్రిన్సిపాల్ ప్రాన్సిన, ఉపాధ్యాయులు వారిని అభినందించారు.

ఫోర్జరీ సంతకంతో ఉద్యోగం

అన్నపై కలెక్టర్‌కు తమ్ముడి ఫిర్యాదు

మాట్లాడుతున్న బాధితుడు రవీందర్

జయశంకర్ భూపాలపల్లి, డిసెంబర్ 12 (నమస్తే తెలంగాణ) : తన సంతకాన్ని ఫోర్జరీ చేసి అక్రమంగా ఉద్యోగం సాధించాడని ఆరోపిస్తూ అన్నపై తమ్ముడు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. చిట్యాల మండలం జడలపేట గ్రామానికి చెంది న తీగల రవీందర్ తన అన్న తీగల సమ్మయ్య చేసిన మోసంపై పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాడు. బాధితుడు రవీందర్ విలేకరులతో మాట్లాడా రు. తన తండ్రి తీగల నర్సయ్య గ్రామ సేవకుడి (సుంకరి)గా పనిచేశాడని, అనారోగ్యంతో 2013లో మృతి చెందగా, తమ అమ్మ కనకమ్మ సైతం అనారోగ్యంతో 2014లో మృతి చెందిందన్నారు. మేము నలుగురం అన్నదమ్ములమని అందులో తాను చిన్నవాడినని తెలిపాడు. మూడో అన్న సమ్మయ్య మా తండ్రి ఉద్యోగం కోసం దరఖాస్తు చేసుకోగా ఇద్దరు అన్నలు కొముర య్య, జగ్గయ్య సంతకాలు చేశారని, నాకు ఇష్టం లేక సంతకం చేయలేదన్నారు. దీంతో నా సంతకాన్ని ఫోర్జరీ చేసి ఉ ద్యోగం పొందాడని రవీందర్ ఆరోపించాడు. ఇ దేంటని ఎన్నిసార్లు నిలదీసినా దాటవేస్తున్నాడ ని తెలిపాడు. ప్రస్తు తం మిషన్ భగీరథ శాఖలో ఒడితెల, గోపాల్‌పూర్ గ్రామాల్లో పనిచేస్తున్నాడని తెలిపారు. ఈ విషయమై చిట్యాల పోలీసులకు, డీఎస్పీకి, మి షన్ భగీరథ డీఈ, ఈఈకి ఫిర్యాదు చేసినా ఫలి తం లేదన్నారు. దీంతో చేసేదేమీలేక గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశానని, తనకు న్యాయం చేయాలని వేడుకుంటున్నాడు.

నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలి

- ములుగు డీఈవో పాణిని
- ముగిసిన సైన్స్‌ఫెయిర్

విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న డీఈవో పాణిని

ములుగురూరల్, డిసెంబర్ 12 : విద్యార్థి దశ నుంచే సైన్స్‌పై మక్కువ పెంచుకొని నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని డీఈవో పాణిని అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జాకారం సోషల్ వెల్ఫేర్ బాలుర గురుకులం పాఠశాలలో నిర్వహిస్తున్న సైన్స్‌ఫెయిర్ గురువారం ముగిసింది. ఈ మేరకు విద్యార్థులకు ఆయన ప్రశంసా పత్రాలు, మెమెంటోలను అందించి మాట్లాడారు. జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులకు, గైడ్ టీచర్లకు, హెచ్‌ఎంలకు అభినందనలు తెలిపారు. కార్యక్రమ విజయవంతానికి కృషి చేసిన ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్యాలకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, కమిటీ కన్వీనర్లు, సభ్యులకు, గైడ్ టీచర్లకు, ఎంఈవో, హెచ్‌ఎం, ఉపాధ్యాయులను డీఈవో అభినందించారు. జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్ మాట్లాడుతూ 284కి పైగా ఎగ్జిబిట్లను విద్యార్థులు తీసుకువచ్చి ప్రదర్శించారని తెలిపారు. కార్యక్రమంలో హనుమకొండ జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసస్వామి, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, కాటం మల్లారెడ్డి, రమాదేవి, గుల్లపల్లి సాంబయ్య, సైకం శ్రీనివాస్‌రెడ్డి, ఎంఈవోలు ప్రభాకర్, కేశవరావు, కొయ్యడ మల్లయ్య, సత్యనారాయణ, హెచ్‌ఎంలు లక్ష్మారెడ్డి, సోమారెడ్డి, తిరుపతి, విద్యాసాగర్, వినోద్‌కుమార్, ఝాన్సీ, బాణాల సుధాకర్, ఉపాధ్యాయ సంఘాల జిల్లా బాధ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పీఏసీఎస్‌ల ద్వారా కామన్ సర్వీస్ సెంటర్ల ఏర్పాటు

భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 12 : జిల్లాలోని అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో కామన్ సర్వీస్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నట్లు పీఏసీఎస్ జిల్లా మేనేజర్ మాధురి అన్నారు. గురువారం ఐడీవోసీ మీటింగ్ హాల్‌లో పీఏసీఎస్ కార్యదర్శులు, సహకార సంఘాల సిబ్బందికి కామన్ సర్వీస్ సెంటర్ల ఏర్పాటు, నిర్వహణపై జిల్లా సహకార అధికారి వాఖ్యానాయక్ ఆధ్వర్యంలో ఆమె శిక్షణ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మాధురి మాట్లాడుతూ కామన్ సర్వీస్ సెంటర్ల ద్వారా 27 రకాల సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్లు రాజు, నారాయణ, అధికారులు శ్రవణ్‌రెడ్డి, రిలీఫ్ రెడ్డి, ఎల్లయ్య పాల్గొన్నారు.

దళితబంధు సాధన సమితి పోస్టుకార్డు ఉద్యమం

పోస్ట్ కార్డులను బాక్స్‌లో వేస్తున్న నాయకులు

కాటారం, డిసెంబర్ 12 : మండలకేంద్రంలో దళితబంధు సాధనసమితి ఆధ్వర్యంలో గురువారం పోస్టు కార్డుల ఉద్యమం చేపట్టారు. జిల్లా అధ్యక్షుడు సంపత్ ఆధ్వర్యంలో ఉప తపాలా అధికారి కార్యాలయం వద్ద పోస్ట్ బాక్స్‌లో సీఎం రేవంత్‌రెడ్డి, కలెక్టర్ రాహుల్‌శర్మ పేర రాసిన ఉత్తరాలను వేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేటాయించగా ఫ్రీజ్ చేసిన రెండో విడుత దళితబంధు నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. అర్హులైన దివ్యాంగులకు ఉపాధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలనే డిమాండ్లతో కూడిన కార్డులను పోస్ట్ చేశారు. కార్యక్రమంలో నాయకులు పంతకాని సడువలి, నార రమేశ్, ఆత్మూరి శంకర్, మంద ప్రవీణ్, జాడి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గణపురాన్ని ప్రథమ స్థానంలో నిలపాలి

గణపురం, డిసెంబర్ 12 : సీఎం కప్ పోటీల్లో గణపురం మండలాన్ని ప్రథమ స్థానంలో నిలపాలని ఎంపీడీవో భాస్కర్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్ క్రీడా మైదానంలో నిర్వహించిన మండల స్థాయి ముగింపు వేడుకలకు ఆయన హాజరై మాట్లాడారు. ఆటల పోటీలను విజయవంతంగా నిర్వహించడంలో వ్యాయామ ఉపాధ్యాయుల కృషి అభినందనీయమన్నారు. మండల క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించాలని పిలుపునిచ్చారు. పోటీల్లో కబడ్డీ విభాగంలో గణపురం ప్రథమ, చెల్పూర్ ద్వితీయ స్థానం, బాలికల విభాగంలో గణపురం ప్రథమ, చెల్పూర్ ద్వితీయ స్థానం సాధించగా, ఖోఖో బాలుర విభాగంలో గణపురం ప్రథమ, చెల్పూర్ ద్వితీయ స్థానంలో నిలిచింది. అలాగే ఖోఖో బాలికల విభాగంలో చెల్పూర్ ప్రథమ, గణపురం ద్వితీయ స్థానం సాధించి విజేతలుగా నిలిచారు. అనంతరం విజేతలుగా నిలిచిన జట్లు, క్రీడాకారులకు మెడల్స్ అందజేశారు. ఎంఈవో ఊరుగొండ ఉప్పలయ్య, హెచ్‌ఎం దేసు సతీశ్‌కుమార్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, డైరెక్టర్ కట్కూరి శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీటీసీ మోటపోతుల శివ శంకర్‌గౌడ్, పీడీ కోసరి సరిత పాల్గొన్నారు.

కంటి తుడుపుగా సీఎం కప్ క్రీడలు



ఏర్పాట్లు లేక భవనం నీడలో ఉన్న క్రీడాకారులు

ఏటూరునాగారం, డిసెంబర్ 12 : సీఎం కప్ క్రీడలకు నిధులు సక్రమంగా కేటాయించకపోవడంతో క్రీడాకారులు, పీఈటీలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మండల కేంద్రంలో మూడు రోజులుగా మండలస్థాయి క్రీడలను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని క్రీడా మైదానంలో నిర్వహించారు. సుమారు 300మంది క్రీడాకారులు, 12మంది పీఈటీలు 12గ్రామ పంచాయతీల నుంచి పాల్గొన్నారు. అయితే క్రీడల నిర్వహణకు అవసరమైన టీ షర్టులు, క్యాప్స్, విజిల్స్ అందించకపోవడంపై పీఈటీలు అభ్యంతరం వ్యక్తం చేశారు. అథ్లెటిక్స్‌ను కొలిచేందుకు కనీసం టేపులు కూడా ఇవ్వకపోవడంతో గంటల తరబడి ఆలస్యంగా పోటీలు నిర్వహించారు. అవసరమైన మేరకు టెంట్లు కూడా వేయకపోవడంతో విద్యార్థులు పాఠశాల భవనం నీడలోనే ఉండాల్సి వచ్చింది. క్రీడా మైదానం పక్కనే ఉన్న వాటర్ ట్యాంకుపైకి విద్యార్థులు ఎక్కి కూర్చోవడం కనిపించింది. కనీసం మెడికల్ సిబ్బందిని ఏర్పాటు చేయలేదు. బుధవారం ఇద్దరు విద్యార్థులు గోపిక, అనిత క్రీడల్లో అస్వస్థతకు గురయ్యారు. అధికారులు స్పందించి గురువారం వైద్య సిబ్బందిని నియమించారు. కాగా, ఈ విషయంపై ఎంపీడీవో రాజ్యలక్ష్మిని వివరణ కోరగా గురువారం క్రీడల నిర్వహణ కోసం రూ.20వేలు బడ్జెట్ వచ్చిందని తెలిపారు.

ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై అవకతవకలు జరగొద్దు

గోవిందరావుపేట : సిబ్బందితో మాట్లాడుతున్న మహేందర్‌జీ

గోవిందరావుపేట/ఏటూరునాగారం/మంగపేట/మహదేవపూర్, డిసెంబర్ 12 : ఇందిరమ్మ యాప్ సర్వేలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ, ఇన్‌చార్జి అడిషనల్ కలెక్టర్ సంపత్‌రావు, సివిల్‌సప్లయి డీఎం రాంపతి అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల సర్వేలో భాగంగా గురువారం సర్వే కార్యక్రమాన్ని వారు పరిశీలించారు. చల్వాయిలో మహేందర్‌జీ, కోయగూడ ఎల్లాపూర్, కమలాపురం, రాజుపేట, మల్లూరు, వాడగూడెంలో సంపత్‌రావు, శివ్వాపూర్‌లో రాంపతి, మహదేవపూర్ మండలంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు పరిశీలించారు. సర్వేపై ప్రజలతో అన్ని విషయాలు తెలుసుకొని తప్పులు లేకుండా నమోదు చేయాలని సూచించారు. అనంతరం సర్వే తీరుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. వారి వెంట తహసీల్దార్ సృజన్ కుమార్, కార్యదర్శి భారతి, ఎంపీడీవోలు రాజ్యలక్ష్మి, భద్రు, మహదేవపూర్‌లో జీపీ కార్యదర్శులు రమేశ్, దామోదర్‌రెడ్డి, అంజలిరెడ్డి, సతీశ్, సృజన్, కల్పన, గాయత్రి, జీపీ సిబ్బంది గరిగే రమేశ్, సంతోశ్, వంగల రాజమౌళి, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

108 అంబులెన్స్‌లో సుఖ ప్రసవం

కాటారం, డిసెంబర్ 12 : మండలంలోని జాతీయ రహదారిపై 108 అంబులెన్స్‌లో కాటారం గ్రామానికి చెందిన దుర్గం సాంబలక్ష్మి గురువారం సాయంత్రం సుఖ ప్రసవమైనట్లు 108 సిబ్బంది తెలిపారు. సాంబలక్ష్మి పురిటి నొప్పులతో బాధపడుతున్నట్లు సమాచారం రావడంతో ఈఎంటీ శ్రీకాంత్, పైలట్ ప్రవీన్ కుమార్ అంబులెన్స్‌లో భూపాలపల్లి 100 పడకల ఆస్పత్రికి తరలిస్తుండగా నొప్పులు తీవ్రమయ్యాయి. దీంతో ఈఎంటీ మేడిపల్లి సమీపంలో నార్మల్ డెలివరీ చేయడంతో మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లీ బిడ్డ క్షేమంగా ఉన్నారని, వారిని చికిత్స కోసం భూపాలపల్లికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

వెంకటాపూర్, డిసెంబర్ 12 : మండలంలోని అడవి రంగాపూర్ గ్రామ పరిధి బండ్లపాడు గొత్తికోయలకు అడవుల్లో సంభవించే అగ్నిప్రమాదాలపై ఎఫ్‌ఆర్‌వో డోలి శంకర్ ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎఫ్‌ఆర్‌వో ఆధ్వర్యంలో అధికారులు గొత్తికోయలు వేటకు ఉపయోగించే బాణాలు, వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఎఫ్‌ఆర్‌వో మాట్లాడుతూ అగ్నిప్రమాదాల వల్ల అటవీ సంపద దెబ్బతింటున్నదన్నారు. ఎవరైనా జంతువులను వేటాడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో డీఆర్వో యాకూబ్ జాని, బీట్ ఆఫీసర్లు, బేస్ క్యాంప్ సిబ్బంది పాల్గొన్నారు.

చెరువులో మునిగి మత్స్యకారుడు మృతి

తాడ్వాయి, డిసెంబర్ 12 : చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుడు చెరువులో మునిగి చనిపోయిన ఘటన మండలకేంద్రంలోని ఇందిరానగర్‌లో గురువారం ఉదయం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మత్స్యకారుడు సాదు వీరస్వామి(57) చేపలు పట్టేందుకు గ్రామ సమీపంలోని బంగారుకుంట చెరువుకు వెళ్లి వల వేసి బయటకు వచ్చాడు. గంట తర్వాత వల తీసేందుకు చెరువులోకి దిగిన వీరస్వామి లోతు ఎక్కువగా ఉన్న ప్రాంతానికి వెళ్లడంతో ఈత రాకపోవడంతో నీళ్లలో మునిగి చనిపోయాడు. అటుగా వెళ్లిన రైతులు గుర్తించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో మృతదేహాన్ని బయటకు తీశారు. కాగా వీరస్వామి మృతితో గ్రామంలో విషాదచాయలు అలముకున్నాయి. నిరుపేద బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

ఎదిర సబ్ సెంటర్‌లో వైద్య శిబిరం

వెంకటాపురం(నూగూరు), డిసెంబర్ 12 : మండల పరిధిలోని ఎదిర సబ్‌సెంటర్‌లో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. సెల్ స్కీనింగ్ టెస్టులు చేయడంతోపాటు అబా ఐడీ కార్డు ఆన్‌లైన్ నమోదు కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్యాధికారులు పవన్, ఆశీష్, జ్యోతి, సత్యనారాయణ, వైద్య సిబ్బంది ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★త్రినేత్ర హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. 8520980099 / 8520874499.
NT-338978-All

CHANGE OF NAME

★I, MEER YAKUB PASHA R/o. 11-23-1359/A, L.B. Nagar, Warangal hereby changed the name of my minor daughter from BUSHRA MEER YAKUB TO BUSHRA. Hence forth, she will be known as BUSHRA D/o MEER YAKUB PASHA.
NTW-17398

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

నూతన సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలి

ములుగురూరల్/భూపాలపల్లి రూరల్, డిసెంబర్ 12 : మీ సేవలోని నూతన సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని ములుగు జిల్లా మేనేజర్ దేవేందర్, భూపాలపల్లి ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ శ్రీకాంత్ తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ కొత్తగా రెవెన్యూ డిపార్ట్‌మెంట్ నుంచి 6రకాల సర్వీసులు, ఫారెస్టు డిపార్ట్‌మెంట్ నుంచి 2రకాల సర్వీసులు, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, సీనియర్ సిటిజన్ డిపార్ట్‌మెంట్ నుంచి ఒక సర్వీసు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ప్రజలు నూతన సర్వీసులను వినియోగించుకోవాలని సూచించారు.

గణపసముద్రం సరస్సు తైబందీ ఖరారు

గణపురం, డిసెంబర్ 12 : గణపసముద్రం సరస్సు ఆయకట్టుకు 2024-25 యాసంగి వరి పంట సాగుకు తైబందీ ఖరారు చేశారు. గురువారం మండలకేంద్రంలో ఐబీ ఈఈ బసవ ప్రసాద్‌గౌడ్, తహసీల్దార్ మధురకవి సత్యనారాయణస్వామి ఆధ్వర్యంలో ఐబీ అధికారులు రైతులతో సమావేశం నిర్వహించారు. అందరి ఆమోదంతో ఊటు కాల్వ, కోట కాల్వ కింద 400 ఎకరాలకు, మత్తడి కాల్వకు 550 ఎకరాలు, కొత్త కాల్వ, చుట్టు కాల్వకు 400 ఎకరాలకు తైబందీ ఖరారు చేశారు. కార్యక్రమంలో ఐబీ ఏఈఈ మహేందర్, సమ్మారావు ఎమ్మార్వై దేవేందర్ పాల్గొన్నారు.

బాలల పరిరక్షణ కమిటీపై అవగాహన

ములుగురూరల్, డిసెంబర్ 12 : గ్రామ బాలల పరిరక్షణ కమిటీ బలోపేతంపై మండలంలోని మల్లంపల్లి గ్రామంలో అవగాహన కల్పించారు. కార్యక్రమానికి ఎంపీవో రహీమ్ హాజరై మాట్లాడారు. బాలల పరిరక్షణ కమిటీ బలోపేతం ద్వారా పిల్లల సంక్షేమం, రక్షణకు ఎంతో మేలు జరుగడంతోపాటు పిల్లల సమస్యలను పరిష్కరించడంలో కమిటీ ముఖ్యభూమిక పోషిస్తుందని తెలిపారు. ఈ కమిటీ సభ్యులు గ్రామంలో పిల్లల విద్య, ఆరోగ్యం, భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమాఏశంలో జీపీ స్పెషల్ ఆఫీసర్ నర్సయ్య, జీపీ కార్యదర్శి పోలు రాజు, సోషల్ వర్కల్ జ్యోతి, చైల్డ్ హెల్ప్ లైన్ విక్రమ్, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగి అంకితభావంతో పనిచేయాలి

భూపాలపల్లి రూరల్. డిసెంబర్ 12 : ప్రతీ ఉద్యోగి అంకితభావంతో పని చేసి కంపెనీ అభివృద్ధికి కృషి చేయాలని భూపాలపల్లి ఏరియా ఎస్‌వోటు జీఎం కవీంద్ర అన్నారు. గురువారం కేటీకే-6 ఇంక్లైన్ గనిని మల్టీ డిపార్ట్‌మెంట్ కమిటీ సందర్శించింది. ఈ సందర్భంగా కంపెనీ స్థితి గతులు, ఉత్పత్తి ఉత్పాదకత, సంక్షేమ పథకాలు, కాస్ట్ ప్రొడక్షన్‌ను కార్మికులకు కమిటీ సభ్యులు వివరించారు. అలాగే కార్మికులు, అధికారుల నుంచి సూచనలు, సలహాలను తీసుకున్నారు. ఈ సందర్భంగా కవీంద్ర మాట్లాడుతూ కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ తగ్గించి కంపెనీని లాభాల బాటలో నడిపించాలని సూచించారు. కార్యక్రమంలో ఏజీఎం జ్యోతి, కేటీకే-1 గ్రూప్ ఏజెంట్ వెంకటరమణ, డీజీఎం రాజారావు, ఐఈడీ ఎస్ఈ వసంత్, కేటీకే-6 ఇంక్లైన్ గని మేనేజర్ రామ్ భరోస్ మెహతా, డీవై పీఎం గుండు రాజు, ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్ ఏవో గణేశ్, సేఫ్టీ ఆఫీసర్ నాగరాజు పాల్గొన్నారు.

దొంగతనాల కేసులో ఒకరి రిమాండ్

మహదేవపూర్, డిసెంబర్ 12: మండలంలో గ్యాస్ సిలిండర్లు దొంగతనానికి పాల్పడుతున్న వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేసి గురువారం రిమాండ్‌కు తరలించారు. ఎస్సై కథనం ప్రకారం.. మండల కేంద్రంలోని పోచమ్మ వాడలో అడప లక్ష్మీనారాయణ ఇంట్లో సిలిండర్లు దొంగతనానికి గురైనట్లు ఈనెల 10న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయగా ఇదే గ్రామానికి చెందిన చీలం పవన్‌కుమార్‌ను గుర్తించి అరెస్ట్ చేసి ఆరు గ్యాస్ సిలిండర్లను రికవరీ చేశారు. నిందితుడిని కోర్టులో హాజరుపర్చి రిమాండ్‌కు తరలించినట్లు చెప్పారు.

చోరీ కేసులో 15నెలల జైలు

కాటారం, డిసెంబర్ 12 : మండలకేంద్రంలోని ఆదర్శనగర్ కాలనీలో గతేడాది అక్టోబర్‌లో చోరీలకు పాల్పడిన దొంగకు భూపాలపల్లి అదనపు కోర్టు గురువారం 15 నెలల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై అభినవ్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. ఆదర్శనగర్ కాలనీలో ముస్కుల సురేందర్‌రెడ్డి, టీచర్ రేపాల వేణుగోపాల్ ఇళ్ల తాళాలు పగులగొట్టి 2023 అక్టోబర్ 22, 25 తేదీల్లో దొంగతనాలు జరిగాయి. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేశారు. చోరీకి పాల్పడిన వ్యక్తి మంచిర్యాల జిల్లా నీల్వాయి గ్రామానికి చెందిన చింతకింది సతీశ్‌గా గుర్తించి అరెస్ట్ చేసి రిమాండ్ చేశారు. కోర్టు పీసీ రాజేందర్ పలువురు సాక్షులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ కుమార్ వాదనలు వినిపించారు. దీంతో అదనపు మెజిస్ట్రేట్ అఖిల చోరీకి పాల్పడిన వ్యక్తి సతీశ్‌గా నిర్ధారించి 15 నెలల జైలు శిక్ష విధించినట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

మరో ఇద్దరికి గాయాలు

వెంకటాపురం(నూగూరు), డిసెంబర్ 12 : రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరో ఇద్దరికి గాయాలైన ఘటన మండల పరిధిలోని వీరాపురం గ్రామ సమీపంలో గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. తుర్పవానిగూడెం గ్రామానికి చెందిన తుర్పు వంశీ, కోయబెస్తగూడెం గ్రామానికి చెందిన తుర్పు నవీన్, వీరాపురం గ్రామానికి చెందిన నల్లబోయిన శరత్ అనే ముగ్గురు యువకులు ద్విచక్ర వాహనంపై తుర్పవానిగూడెం గ్రామం నుంచి వెంకటాపురం మండల కేంద్రానికి వస్తున్నారు. వీరాపురం గ్రామ సమీపంలోకి రాగానే ద్విచక్రవాహనం అదుపు తప్పి పడిపోగా ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. మండలకేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలించి ప్రథమ చికిత్స అనంతరం ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తరలిస్తుండగా ఏటూరునాగారం సమీపంలోకి చేరుకోగానే తుర్పు వంశీ మృతి చెందాడు. కాగా, వంశీ తుర్పవానిగూడెం బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ సూరిబాబు కుమారుడు. వంశీ మృతితో కుటుంబ సభ్యులతోపాటు బీఆర్ఎస్ శ్రేణులు, గ్రామస్తులు దిగ్భ్రాంతికి గురయ్యారు.

అగ్ని ప్రమాద బాధితులను ఆదుకోవాలి

టేకుమట్ల, డిసెంబర్12 : ఇటీవల ప్రమాదవశాత్తు అగ్నిప్రమాదం జరిగి ఇండ్లు కాలిపోయిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్ఎస్ కార్మిక శాఖ మండల అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణగౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ రామకృష్ణాపూర్ (వి) గ్రామానికి చెందిన ఎడ్ల పోశాలు, వెలిశాల గ్రామానికి చెందిన పోతుగంటి సమ్మయ్య ఇండ్లు కాలిపోయాయన్నారు. గూడుతో పాటు నిత్యావసర సరుకులు, దుస్తులు, డబ్బులు, బంగారం కాలిపోయి నిరాశ్రయులయ్యారన్నారు. ఆ కుటుంబాలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు కేటాయించి, ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

మొగుళ్లపల్లి / చిట్యాల, డిసెంబర్ 12 : దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ గురువారం భోజన విరామంలో పాఠశాల ఎదుట ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 010 పద్దు ద్వారా వేతనాలు అందజేయాలన్నారు. గత పీఆర్సీలో నష్టపోయిన ఉపాధ్యాయులకు నోషనల్ సర్వీస్ కల్పించాలని, 317 జీవోను అమలు చేసి ప్రమోషన్లు, కారుణ్య నియామకాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు తాళ్లపల్లి రాకేశ్, మేకల రమేశ్, ఉపాధ్యాయులు రఘుపతి, రాం కోటేశ్వర్, ప్రణీత, రవీందర్, ధనలక్ష్మి, వెంకటేశ్వర్లు, సమీరా, వాణి, ఆయేషా, జోష్ణ, శివ, రాజు, శ్రీకాంత్, పాల్గొన్నారు.

ఐకేపీ వీవోఏల మండల అధ్యక్షురాలిగా రుద్రమదేవి

వెంకటాపూర్, డిసెంబర్ 12 : ఐకేపీ వీవోఏల మండల అధ్యక్షురాలిగా కొండ రుద్రమదేవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పాలంపేట గ్రామానికి చెందిన కొండ రుద్రమదేవిని మండల అధ్యక్షురాలితో పాటు రాష్ట్ర జేఏసీ ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా సంద రమేశ్, కోశాధికారిగా తైనబోయిన సరోజన, ఉపాధ్యాక్షురాలిగా హట్రికి సుజాత, సహాయ కారద్యదర్శిగా తరాల తిరుపతి, సభ్యులుగా రాజేశ్వరి, రాజలక్ష్మి, జ్యోతి, శిరీష, సరళ, స్వర్ణలత, కుమార్, సాంబయ్య, భద్రమ్మ, మమత, సుమలత, రాణి, విజయలక్ష్మి, ప్రసన్నను ఎన్నుకున్నారు.